# ఒంటరి చిత్రం



మసిబొగ్గు చిత్రకారుడు రోడ్డు మొండిగోడలపై విజృంభించాడు.

మొండిగోడలు భర్తీ కాగా, మండిపోతూ, తారు రోడ్లూ అతని పాలబడ్డాయి.

ఆ మహానగరంలో అతని చిత్రలేఖనా ప్రదర్శనానికి గుర్తింపు లేదు. అతనిలో గుర్తింపుకొరకు తాపత్రయమూ కానరాదు.

బికారి.

కూలి.

గోడలకి [illegible] లేదు.

చిత్రాలకి [illegible] లేవు.

* *

మసిబొగ్గు సుందరి నవ్వుతూంది.

వేరొకచోట నాట్యం చేస్తోంది.

ఇంకొకటేదో వినిపిస్తోంది.

అనేకచోట్ల అనేక భంగిమలలో చిత్రీకరించబడిన ఆ సుందరి ఒకే ఒక వ్యక్తి ప్రతిరూపంగా సుస్పష్టంగా గోచరిస్తోంది.

* * *

పిచ్చివాడు, భగ్న ప్రేమికుడు — ప్రజాభిప్రాయం.

పలకరించినా పలకడు, శూన్య దృక్కులు — నిజం ఎవ్వరికీ తెలియదు.

* * *

ఒక చిత్రం రఘు దృష్టిని ఆకర్షించింది.

అతని మనస్సు చలించింది.

కారు వేగం తగ్గింది.

ఆమె ...

నవ్వింది, చిలిపిచూపు చూసింది.

నాట్యం చేసింది, ఒయ్యారం ఒలకబోసింది.

అతని హృదయంలో మంటలు చెలరేగాయి.

అనుమానం లేదు — రేఖ!

ఎవ్వరీ చిత్రకారుడు?

రేఖకీ, అతనికీ గల సంబంధం ఏమిటి! ?

మనసు శంకించింది.

ఎందుకా శంక? రేఖనా శంకించేది? మనసు సరిపెట్టుకోవాలనుకుంది.

కాని, పరిపరి విధాల ఆలోచిస్తోంది.

రేఖ కళ్లలో మెదులుతూ ఉంది.

సుందరి నల్లగా నవ్వుతూంది.

కారు గమ్యం మారింది.

పరిసరాలను గమనించేసరికి ఊరు దాటి వచ్చేసింది.

అల్లంత దూరాన అడవి.

ఆరాటపడిన మనసు అడవికి దారితీసింది.

అడవిలో కూడా ఏకాంతానికి భంగం!

అతడు నిలిచిన స్థలానికి దగ్గరలో కూపు.

కారికి కలప ఎక్కుతూంది.

కూలీలనానికి హుషారు పాట.

మేస్త్రీ హెచ్చరిక, కూలీల అనుసరణ —

| | |
|---|---|
| "హే ..." | "హే ..." |
| "ఊరీ బయటా..." | "ఊరీ బయటా?" |
| "చెరువూ గట్టూ" | "చెరువూ గట్టూ!" |
| "గట్టుమీదా ..." | "గట్టుమీదా?" |
| "కన్నెపిల్ల ..." | "కన్నెపిల్ల !!" |

"ఝార్ థోడా ..."
"ఇంకా కొంచెం ..."
"దేఖో భయ్యా ..."
"దాని కళ్ళూ ..."
"మీన కళ్ళు ..."
"అరె, ఇంకొక పట్టు ...
"పట్టురా భయ్యా ..."
"ఛీ! ఛీ! డవ్వా ..."
"రోషం లేదూ?"
"మూతీ మీద ...
"మీసం లేదూ?"
"ఝార్ థోడా ..."

"ఝార్ థోడా ...
"ఇంకా కొంచెం ..."
"దేఖో భయ్యా ..."
"దాని కళ్ళూ?"
"మీన కళ్ళు !!"
"ఇంకొక పట్టు ..."
"పట్టురా భయ్యా!"
"ఛీ! ఛీ డవ్వా!?"
"రోషం లేదూ! ?"
"మూతీ మీద?"
"మీసం లేదూ! ?"

రఘు అక్కడ నిలవలేక పోయాడు.
ఇంజను రొదలో పాట కలిసిపోయింది.
రోషం లేదూ!?
ఎందుకు లేదు !!

• • •

అతణ్ణి చూస్తే ఎవరికైనా జాలి కలుగుతుంది.
"ఎవరు నువ్వు?" కఠినంగా ప్రశ్న.
జవాబు లేదు.
"విన్నే ..."
చలనం లేదు.

ప్రేమలత ఏపుగా అల్లుకొని చిగురించనూవచ్చు; నిప్పచ్చరంగా మాడిపోనూవచ్చు. ఒకరి ప్రేమకు సుందిరిఅయి, మరొకరి జీవితంలో అడుగిడిన జంటలో అనుమానం దయ్యంలా పీడిస్తూంటే నిజం గొంతుక వినిపించడం కష్టమే — అటువంటి సమయాలలో ఆరాధన పిచ్చిగా మారుతుంది, ప్రేమ ద్వేషంగా మారుతుంది. పర్యవసానం...

---

"నీ పేరు?"
ప్రయోజనం లేదు.
"రేఖ ... రేఖ తెలుసునా?"
"......" అతని కళ్లలో ఏదో కొత్త కాంతి.
"రేఖ ... రేఖ తెలియదూ?"
"......" కాంతి నీరుగా మారింది.
అనుమానం బలపడింది.

జనసమ్మర్దమైన ఆ ప్రదేశంలో ఎక్కువసేపు తర్కించడం భావ్యం కాదనుకున్నాడు రఘు.

• •

"ఎవరు?"
"తెలియదు."
"రేఖా! మభ్యపెట్టకు."
"ఎవడో పిచ్చివాడు గీసిన చిత్రాలలో నా పోలిక ఉన్నదని మీరు తెలిసీని అపోహలతో నన్నిక్కడికి ఈడ్చుకొని వచ్చారని గ్రహించాను. నిజంగా నా కథ ఎవరో తెలియదు."
"రేఖా! ..."
"నిజం."
"నన్ను మోసగిస్తున్నావు!"
"పరిస్థితులనుబట్టి మీలో ఉత్పన్నమైన అనుమానం భావ్యమైనదే. కాదనను."
"నన్నింకా పిచ్చెక్కించకు!"
"శాంతించండి."
"......"
కారు ఇల్లు చేరింది.
"దిగు."
"మీరు?"


# దోమల బాధ ఇక లేదాయి ! హాయి, హాయి !

దోమలను దూరం చేసే
ఎంతో శక్తివంతమైన లోషన్

# లినెట్

• ఒక సారి పులుము కుంటే ఎన్నోగంటల పాటు దోమలనూ, ఇతర కీటకములనూ దూరంగా ఆవుతుంది.
• వెంటనే కీటకములను దూరం చేస్తుంది.
• విషపదార్థము కాదు
• హాని చేయదు.
• సున్నితమైన శరీరానికి కూడా దురదను పుట్టించదు.
• దుస్తులకు మరకలు పడవు
• చక్కటి సువాసన.




అన్ని చోట్లా దొరుకుతుంది.

"నీకు ఆలోచించుకోవడానికి వ్యవధి నిస్తున్నాను" అంటూ విసురుగా కారు డ్రైవుచేసుకుంటూ వెళ్లిపోయాడు రఘు.

* * *

అమృతభాండంలో విషబిందువు.

రేఖ దీరంగా ఆలోచిస్తూ ఉంది.

ఎంత రాత్రి గడిచినా రఘు ఇంటికి రాలేదు.

ఆలోచనలు గతాన్నంతా కలయదవ్వుతున్నాయి.

ఒక్కసారిగా ఏదో స్ఫురణకు వచ్చినట్లు ఉలిక్కి పడింది రేఖ.

"కుమార్! నీ కింతగా అన్యాయం జరిగిందా!!" తనలో అనుకోబోయిన మాట పైకే అనేసింది.

"నేటికీ నీ వింతగా నన్ను ఆరాధిస్తున్నావా?" అంటూ కుమిలిపోయింది.

తాను చేసిన పాపం క్షమించరానిది.

రఘు రాగానే నిజాన్ని చెప్పాలి ... నిజాన్ని చెప్పాలి.

పోర్టికోలో చప్పుడు.

బయటికి తొంగిచూసిన రేఖ ఆశ్చర్యపోయింది.

కుమార్ పోర్టికోలో బిచ్చగానిలా కుంటుకుంటూ భయం భయంగా తచ్చాడుతున్నాడు.

పరుగున బయటికి వెళ్ళింది రేఖ.

"కుమార్!"

ఏదో అస్పష్టంగా గొణుక్కుంటూ రేఖనే పరికిస్తున్నాడు కుమార్.

"నేను, రేఖను, కుమార్ ... పాపిష్టి దాన్ని."

"రేఖా!! ... రేఖా ..."

"ఆవేశపడకు, కుమార్. నేను పరాయి స్త్రీని."

"రేఖా!" అతని ముఖం విషాదంతో నిండిపోయింది.

ఉన్నట్లుండి పెద్ద పెట్టున నవ్వసాగాడు.

నివ్వెరపోయింది రేఖ!

"నన్ను క్షమించు, కుమార్ ... క్షమించానని ఒక్క మాట అను, కుమార్. నా కంతే చాలు."

నవ్వుకుంటూనే వెనుదిరిగాడు — పిచ్చివాడు.

* * *

భారంతో తల వంచుకొని కుర్చీలో కూర్చుండిపోయిన రేఖ, రఘు రాకను గమనించలేదు.

"క్షమించాడా?" ఎగతాళిగా ప్రశ్న.

"మీరు ... మీరు?"

"ఔను. నేను, నేనే! ఇందాకటి వరకు ఏమీ ఎరగనంటావే, వంచకీ. గెటౌట్ !!"

"రఘూ! ! ... మీకు నిజం చెపుతాను."

"అవసరం లేదు. గెటౌట్!!" విసురుగా పైకి వెళ్లి తలుపులు బిగించుకున్నాడు రఘు.

రేఖ పరిస్థితి వర్ణనాతీతం!!

* * *

భళ్ళున తెల్లవారింది.

భవంతి బోసిపోయింది.

రఘు చేతిలో ఉత్తరం.

"పూజ్యులైన మీకు,

ఉత్తరాన్ని చించివేయవద్దని మనవి. పూర్తిగా చదువుకున్న తరవాత దహించివేయండి.

మిమ్మల్ని విడిచి వెళ్లటానికి నాకు కాళ్ళు ఆడటం లేదు. నేను దోషినని నిర్ధారణ చేసుకున్న మనసుకు నేను ముఖాముఖిగా నిజం చెప్పినా వినే ఓర్పు మీలో లేకుండాపోయిందని గ్రహించాను. విన్నా, కల్పన

# నేస్తమా!!

నేస్తమా!. . .

కాలం గడిచిపోతోంది. . . మాలో
నీ స్మృతి సడలిపోతోంది. . . నీ
సమకాలీనులమైన మేమే
కత్తులూ. . . గునపాలూ దాల్చి
నీ ఆశయాలని చీల్చి చెండాడుతున్నాం!
ఆ దో విప్లవమనీ
అదే నాగరకత అనీ చెప్పుకుంటున్నాం!!
ఈనాడు నీవే కనిపిస్తే
నీ ముందు ఎన్నో ప్రశ్న లుంచి
బోనులో ఎక్కించడానికి సిద్ధంగా ఉన్నాం!. . .
ఎఱ్ఱగులాబీల పరిమళాన్ని మరచి చాలా రోజులైంది
ఇప్పుడు మా కవితా వస్తువులు
ఎఱ్ఱ జెండాలూ. . . ఎఱ్ఱటి నెత్తురూను!
విప్లవం. . . సాయుధ విప్లవం! !. . .
నచ్చనివాడి వచ్చని జీవిత మంతం చేస్తాం!. . .
మమ్మల్ని
మెచ్చనివాడిని పిచ్చివాడిగా జమకడ్తాం! !. . .
ఈనాటి ఈ పరిసి తిలో. . . నీ ఆదృశ్యంలో. . .
మా ప్రవర్తనని మందలించేపాటి శక్తి ఎవరికీలేదు
అయినా మాలో కొందరు
అప్పుడప్పుడు నిన్ను తలచుకుని
కన్నీరు కారుస్తుంటారు!. . . అది
నీవు లేవన్న దుఃఖమో. . . నిన్ను తలచుకున్న
ఆనందమో
తెలియని స్థితి! !. . .
ఆ కన్నీటి కొలనులలోనైనా
నీ ఆశయాల రోజాలు విరిసి. . .
నీ చిఱునవ్వుల చిన్నెల తరంగాలు వ్యాపించి. . .
కొంత శాంతి నిస్తున్నాయి. . .
అదే చాలు!. . . భవిష్యత్తు ఎల్లా ఉన్నా
వర్తమానంలోని మాకు. . .
ఆ భాగ్యమైనా ఉంది. . . అదే చాలు! !. . .

—వి సంపత్కుమారాచార్య

అంటారేగాని, ఫలితం లేదు. మీ అనుమానాలను సాక్ష్యాధారాలతో బలపరుచుకొని మీరు ఊహించుకొన్న కథను నేనూ గ్రహించగలను. అది బలమైనది. కాని, జరిగిన కథ వేరైనది. దానికి పునాదులు లేవు.

ప్రేమ వ్యవహారాలంటే నాకు కిట్టేవిగావు. ఒక నిర్భాగ్యుడు నన్ను ప్రేమించానంటూ ఒకప్పుడు నాకు లేఖ వ్రాశాడు. ప్రేమ ద్వేషిని. ద్వేషంతో అన్నయ్యకు ఆ లేఖను సమర్పించి అతడికి బుద్ధి చెప్పమన్నాను. గట్టిగా బుద్ధి చెప్పినట్లూ, పీడ వదలగొట్టినట్లూ అన్నయ్య తిరిగి చెప్పాడు. అతడు తిరిగి కాలేజీకి రాలేదు. తరవాత కొన్నాళ్లకు మరొక లేఖ వచ్చింది. సంబోధన చూసి పీడ కింకా వెర్రి కుదరలేదని అనుకొన్నాను. తనను ఎవరో దుర్మార్గులు అకారణంగా కొట్టారనీ, బలమైన గాయాలు తగిలాయనీ, హాస్పిటల్‌లో ఉన్నాననీ, త్వరలో కోలుకొని వచ్చి నా సన్నిధిలో వాలతావనీ — ఏమేమో వ్రాశాడు.

నాన్నకు ట్రాన్స్‌ఫరు కావడం, ఆ ఊరు విడవడం, అక్కడి సంగతులు మరిచిపోవడం — అన్నీ గతించిపోయాయి.

ఈనాడు మీరు కుమార్‌ని చూపించినప్పుడు అతణ్ణి గుర్తించలేకపోవడంలో నా దోషం లేదు. ఇంటికి వచ్చాక అతణ్ణి ఎక్కడో చూసినట్లు తోచి అతనిని గురించే ఆలోచిస్తూ కూర్చుంటే అప్పుడు జ్ఞాపకానికి వచ్చింది. అతని కాలు విరిచానని అన్నయ్య నాతో చెప్పినప్పుడు, మాటవరస కన్నా డనుకున్నాను గాని, నిజం నాకు తెలియదు. ఈనాడు అతని అంగవైకల్యానికి కారకురాలను నేనేనని గ్రహించి కంపించిపోయాను. అత డింకా నన్ను ఆరాధిస్తున్నది తలుచుకొని సిగ్గుతో దహించుకుపోయాను. అతనికి అంగవైకల్యాన్ని కలిగించిన రాక్షసిని నేనేనని అతనికి తెలియదు. మీకు ఈ నిజాన్ని చెప్పి మీతోకూడా వెళ్లి అతణ్ణి క్షమించమని వేడుకోవాలనుకున్నాను. ఇంతలో అతడే వచ్చాడు. నా పాపం నా కళ్ళెదుట నిలిచింది. క్షమించమని అడిగాను. ఆ క్షణంలో అతణ్ణి నా సమక్షానికి రావించినవారు మీరని ఊహించలేకపోయాను. నేను వెంటనే మీరు రావడం, మీ ఉద్రేకం — నాకు నిజాన్ని తెలిపాయి. మీ అనుమానాన్ని బలపరుచుకోవడానికి — 'నీ రేఖను చూపిస్తా' నని మీరే అతణ్ణి తీసుకొనివచ్చి ఉంటారని నా ఊహ. నా ఊహే నిజమైతే మరొక్క నిజాన్ని కూడా తెలుసుకోండి. అతడు నేటివరకూ పిచ్చివాడుమాత్రం కాడు.

నా కళ్ల ఎదుట నేడే అతడు మతి భ్రమించి వెళ్లిపోయాడు.

ఇందుకు కారకులు మీరు!

అన్నయ్య బ్రతికి ఉంటే మీ అనుమానాన్ని సంపూర్తిగా తొలగించగలిగేదాన్ని. ఇప్పుడు చేయగలిగింది ఇంకేమీ లేదు. క్షమించు కోరుతున్నాను.

కుమార్‌కి మీ రేమైనా సహాయపడగలిగి అతణ్ణి నేటి దుస్థితి నుండి బయటికి తేగలిగితే నా పాపం కడిగివేయబడుతుంది. నా ఆత్మ శాంతిస్తుంది.

సెలవు,
—రేఖ."

* * *

"రేఖా! ..." అంటూ పరుగులుతీసిన రఘుకి ఫలితం దక్కలేదు.

మనశ్శాంతి లేక అరణ్యం వైపు మళ్లించాడు కారు.

కుమార్ కోసం అన్వేషించాలని అనుకొంటూ కారు నిలిపాడు.

అదే పాట —

"ఛీ! ఛీ! డవ్వా!"
"ఛీ ఛీ! డవ్వా?"
"రోషం లేదూ?"
"రోషం లేదూ!?"
"మూతి మీద ..."
"మూతి మీద!?"
"మీసం లేదూ?"
"మీసం లేదూ ! ?"

అచ్చట నిలవలేకపోయిన రఘు కారు స్టార్టు చేశాడు.

వ్యరువ దూసుకుపోయింది కారు. ★